

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

శుక్రవారం 02- 05 - 2025

4 పేజీలు




# కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటాం







-

**కార్మికుల ప్రయోజనాలు కాపాడే టీఎన్టీయూసి**

**పేపరుమిల్లులో టీఎన్టీయూసి జెండా ఎగరేస్తాం**

**రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**టీఎన్టీయూసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు**

**కార్మిక నాయకులకు, సీనియర్ కార్మికులకు ఘన సన్మానం**

**హాజరైన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ నేత గన్ని కృష్ణ**

రాజమహేంద్రవరం , మనం న్యూస్, మే 01 :కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటామని, వారికి ఎలాంటి కష్టం వచ్చినాఆదుకుంటామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్మిక పక్షపాతి అని, కార్మికుల ప్రయోజనాల కోసం టీఎన్టీయూసి నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మేడేను పురస్కరించుకుని టీఎన్టీయూసి ఆధ్వర్యంలో కంబాల చెరువు మదర్ థెరిసా పార్కు వద్ద గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ తదితరులు హాజరయ్యారు. టీఎన్టీయూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మేడే వేడుకల కోసం మూడు రోజులుగా వర్రే శ్రీనివాసరావు, టిఎన్టీయూసి జిల్లా మాజీ అధ్యక్షులు నక్కా చిట్టిబాబు, టిఎన్టీయూసి నగర అధ్యక్షుడు నల్లం శ్రీను, బాక్సు ప్రసాద్, బట్లంకి ప్రకాష్ ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి చేసిన కృషి ఇప్పుడు కనిపిస్తోందని అభినందనలు తెలిపారు. దేశాభివృద్ధిలో కార్మికులది కీలక పాత్ర అని అందుకే కూటమి ప్రభుత్వం వారి సంక్షేమానికి కృషి చేస్తోందని ఆయన అన్నారు. కార్మికుల చెమటతో పరిశ్రమలు నడుస్తాయని దేశాభివృద్ధిలో కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన చెప్పారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో కార్మికులు నష్టపోయారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. కార్మికుల సమస్యలను కార్మిక శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. పేపరుమిల్లులో టీఎన్టీయూసి జెండా ఎగురవేద్దామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పిలుపునిచ్చారు. గ్యాస్ ఏజెన్సీ కార్మికులకు మంచి అగ్రిమెంటు చేయించామని ఆయన అన్నారు. రెండేళ్ళ క్రితం మేడే నాడు తనను, తన తండ్రిని వైసీపీ నాయకులు అన్యాయంగా అరెస్టు చేసి జైలుకు పంపారని, కార్మికుల స్ఫూర్తితో పోరాడి బయటకు వచ్చామని ఆయన గుర్తు చేశారు. కార్మికుల,ప్రజల అండతో ఇప్పుడు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అందుకే కార్మికులకు ఎప్పుడూ అవసరం వచ్చినా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్మికుల ప్రతి సమస్య పరిష్కారిస్తామని ఆయన అన్నారు. కార్మికుల మంచి కోసం టీడీపీ ఆలోచిస్తుందని, పని చేస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కార్మికుల పక్షపాతి అని అన్నారు. పేపరుమిల్లు పరంపర కార్మికులకు న్యాయం చేశామని ఆయన చెప్పారు. తన కుమారుడు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కార్మికులకోసం నిరంతరం పని చేస్తున్నారని, ఎంతో మందికి గుప్త దానాలు చేస్తున్నారని చెప్పారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ టీడీపీ అనుబంధ సంఘాలను మరింత బలోపేతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు సీనియర్ కార్మికులకు, కార్మిక నాయకులకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ చల్లా శంకర్రావు, చాంబర్ మాజీ అధ్యక్షుడు దొండపాటి సత్యంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కూలీని నేనే....

రిక్షా కార్మికులతో కలిసి రిక్షా తొక్కిన మంత్రి రామానాయుడు.


పాలకొల్లులో మేడే వేడుకల్లో.....



పాలకొల్లు, మే 1,మనం ప్రతినిధి : రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఒక్కసారిగా రిక్షా కార్మికునిగా మారిపోయారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో వందలాది మంది రిక్షా కార్మికులతో కలిసి రిక్షా తొక్కారు. అది కూడా మండుటెండలో నాలుగు కిలోమీటర్లు ఎటువంటి అలసట లేకుండా తొక్కారు. మేడే సందర్భంగా గురువారం రిక్షా కార్మికులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ నుంచి పెద్ద గోపురం సెంటర్, పాత పోలీస్ స్టేషన్ సెంటర్, కారుమూరు వారి వీధి, ఎన్టీఆర్ కళాక్షేత్రం, ఆర్టీసీ బస్టాండ్ రోడ్, లాకు దిగువ, రైల్వే గేట్ సెంటర్ మీదుగా మంత్రి కార్యాలయం వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న కార్మికులందరికీ టీ షర్టు, రెండు టవల్స్ ను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంత్రి రామానాయుడు అందజేశారు. అందరికీ పలావ్ ఏర్పాటు చేశారు. ప్రతి కార్మికుడికి మంత్రి రామానాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాలకొల్లు పెద్దకూలి నేనే అన్నారు. గత 15 సంవత్సరాలుగా మేడే రోజున కార్మికులతో కలిసి వేడుకల్లో పాల్గొనడం సంతృప్తి ఆనందాన్ని ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మికులు కర్షకులకు అండగా అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పట్టణంలో పలు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లోనూ మంత్రి రామానాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు జివి ధనాని ప్రకాష్ మండాది అవినాష్ వల్లభు శ్రీనివాస్ పొట్నూరి శ్రీనివాస్ జగ్రత్ రాంబాబు బిరుదుపేట సోమశేఖర్ మల్లంపల్లి పకీర్ బాబు వట్టం గణేష్ జనసేన నాయకులు భాను నరసయ్య తులా రామలింగేశ్వరరావు శీలగం సురేంద్ర కొమ్మల దినేష్ పెనిశెట్టి శ్రీనివాస్ బుట్ట లక్ష్మీనారాయణ విన్నకోట గోపి బిజెపి నాయకులు ఎర్రం శెట్టి పద్మారావు కపర్తి జక్కంపూడి కుమార్ కొల్లి కొండ కుమార్ రియా విన్నకోట గణేష్ మండల రాంప్రసాద్ వరద శేషు మధ్య సన్యాసినాయుడు నడిపెల్లి రామాంజనేయులు గాదే చిన్న వెంకన్న వీర కిరణ్ కుమార్ ముత్తాబత్తుల దొరబాబు మేడిశెట్టి కేశవ అన్న భక్తుల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలను పెంచి ధాన్యం కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోండి

మంత్రి అచ్చెన్నాయుడును కోరిన ఎమ్మెల్యే సత్యానందరావు.




కొత్తపేట మే 01 మనం న్యూస్. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోళ్లలో ఇచ్చిన లక్ష్యాలను సడలించి లక్ష్యాలను పెంచి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ను విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద కలసి కోరారు. ఇటీవల రైతులు ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకురావడంతో విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు సత్యానందరావు కృషి చేస్తున్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని ఆలమూరు మండలంలో 8,998 ఎకరాల్లో,రావులపాలెం మండలం 4728 ఎకరాల్లో,కొత్తపేట మండలంలో 6812 ఎకరాల్లో,ఆత్రేయపురం 4494 ఎకరాల్లో ధాన్యం పంట విస్తీర్ణం ఉందని తెలిపారు. 95 వేల 568 మెట్రిక్ టన్నుల దిగుబడి ఉందని వివరించారు. ఇందులో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం 30 వేల 625 మెట్రిక్ టన్నులు ఇచ్చారని మంత్రికి వివరించారు. ఈ లక్ష్యాలను పెంచి మరో 40 వేల 138 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సత్యానందరావు మంత్రి అచ్చెన్నాయుడును కోరారు. అలాగే సివిల్ సప్లై ఎండీ మనజీర్ జిలానీ సమూన్ ను కూడా కోరడం జరిగింది.

## కుటుంబ సమేతం గా లక్ష్మి నరసింహా స్వామి ని దర్శించుకున్న ప్రభుత్వ విప్



సఖినేటిపల్లి మే 1 మనం న్యూస్ సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకొనియున్నారు. వారికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి , శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి , వేదాశిర్వచనం అందించారు. వీరికి ఆలయ సూపర్డెంట్ పి. విజయ సారధి శ్రీ స్వామి వారి చిత్రపటం ప్రసాదాన్ని అందజేశారని ఆలయ ఆసిస్టెంట్ కమిషనర్ వి. సత్యనారాయణ తెలిపారు

# ప్రసాదం కౌంటర్లు బ్యాంకుకు అందించే పైరవీలు





### అమ్మవారి ఆలయంలో జగన్ నాటకం ఫలించేనా..?

విజయవాడ, మే 1 (మనం ప్రతినిధి) అమ్మవారి ప్రసాదాల కౌంటర్లు అని పేరు చెప్పగానే జగన్ అనే పేరు గుర్తుకు వస్తూ ఉంటుంది. జగన్ సూత్రధారుడిగా ఓ బ్యాంకుకు ఈ ప్రసాదాల కౌంటర్లు అన్ని అందించే చర్యలు చేపట్టాడు. ఇందుకు ఆలయానికి చెందిన ఓ కాంట్రాక్టర్ తెర వెనక చేతులు కలిపి ఓ బ్యాంకుకు చెందిన అధికారితో డీల్ కుదుర్చుకున్నాడు. ప్రసాదాల కౌంటర్లన్నీ ఆ బ్యాంకుకు అప్పగించేందుకు ఆ కాంట్రాక్టర్ ఆలయానికి చెందిన అధికారితోను మంగళగిరి ప్రాంతంలోని ఓ నాయకుడితో మంతనాలు మొదలు పెట్టారు. ఈ బ్యాంకు సిబ్బంది అంతా తన కంట్రోల్లో ఉండే విధంగా ఇప్పటికే జగన్ ఓ 20 మందిని సిద్ధం చేశాడు. ఆ 20 మందితో ప్రసాదాల కౌంటర్లు అన్ని నింపివేసి ఇక తనదైన శైలిలో కిరికిరి చేయడానికి జగన్ ప్లాన్ వేశాడు.

అమ్మవారి ఆలయంలో గతంలోనూ బ్యాంకు వారు చేసిన సమయంలో ఎన్నో అక్రమాలు జరిగినాయి ఇందులోనూ ఈ జగనే కీలకమైన సూత్రధారి దీంతో ఈ జగన్ వ్యవహారంతో తమకు తీవ్రమైన చెడ్డ పేరు వచ్చిందని ఆ బ్యాంక్ అధికారులు లబోదిబోమన్నారు. మళ్లీ ఇప్పుడు అన్ని నేను చూసుకుంటాను కాంట్రాక్టర్ కొంతమంది అధికారులు తనకు అండగా ఉన్నారని ఆ బ్యాంక్ అధికారులను నమ్మించి ప్రసాదాల కౌంటర్ల బాధ్యతలని జగన్ చూసుకునే విధంగా బ్యాంకు వారికి ప్రసాదాల కౌంటర్ లన్ని అధికారికంగా ఇచ్చే విధంగా ఇప్పటికే ఒక కాంట్రాక్టర్ ద్వారా కొన్ని లక్షలు ఇప్పటికే చేతులు మారాయి అని ప్రచారం జరుగుతుంది. ఇంతకీ ఈ జగన్ ఎవరు ? ఇతను వెనుక ఉన్న కాంట్రాక్టర్ ఎవరు ? ఆ మంగళగిరి నాయకుడు ఆ అధికారి ఎవరు ? త్వరలోనే తెలిసే అవకాశం.

## దేశాభివృద్ధి నిర్మాతలు శ్రామికులే

- కార్మికుల సంక్షేమమే – జనసేన లక్ష్యం
- శ్రామిక, కార్మిక, కర్శకులా రా ఐక్యం కండి
- జనసేన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మే డే వేడుకలు
- భవన నిర్మాణ కార్మికులకు అల్పాహారం పంపిణీ చేసిన అనుశ్రీ
- కార్మిక సమస్యలకు ఇక స్వస్తి చెప్పాలి
- అనుశ్రీ సత్యన్నారాయణ



రాజమహేంద్రవరం, మనం న్యూస్, మే 01 : ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూకూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్మికుల పక్షపాతి అని అన్నారు. రాజమండ్రిలో జనసేన ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అనుశ్రీ సత్యన్నారాయణ మాట్లాడుతూ సమావేశం కు విచ్చేసిన కార్మికులందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. కార్మికుల భవితకు భద్రత కల్పిస్తుంది ఈ శ్రమ్ కార్డుల ద్వారా బీమా కల్పిస్తుంది అన్నారు. ఏ దేశ అభివృద్ధికైనా శ్రామికులే కారణం అని ఆర్థిక రంగానికి వెన్నెముక లాంటి వారు అని అన్నారు. కార్మికుల పట్ల వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇళ్ళు కట్టాలి అంటే దబ్బు ఉంటే సరిపోదు కార్మికుల సహకారం తప్పని అన్నారు. వీళ్ళలో అర్హత ఉండి ప్రోత్సాహం లేక ఎంతోమంది ఇంజనీర్ లు ఉన్నారు అని పని రాని వాళ్ళ చేత ఇళ్ళు కట్టి కూలి పోయే పరిస్థితి తెచ్చుకోకండి అన్నారు. కార్మికుల కష్టంతో చెమటతో అనేక పరిశ్రమలు ముందుకు సాగుతున్న సంస్థలు కార్మికులకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం ప్రభుత్వం బాధాకరం అన్నారు. రాజమండ్రి పేపర్ మిల్ యాజమాన్యం కార్మికుల పట్ల వ్యవహారిస్తున్న వైఖరి మార్చుకోవాలి అని అన్నారు. అనంతరం కార్మికులకు అల్పాహారం వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ సిటీ కార్యదర్శులు అల్లటి రాజు, గుణ్ణం శ్యామ్ సుందర్, విన్నవాసు, జనసేన నాయకులు వీరబాబు విజయ్,దుర్గాప్రసాద్ జన సైనికులు, వీర మహిళలు, పాల్గొన్నారు.

## కార్మికుల పార్టీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ

### ఈ ఎస్ ఐ ఆసుపత్రిని వందకోట్ల నిధులతో అభివృద్ధి చేశా

### సౌకర్యాల కల్పనకు ప్రస్తుత ప్రభుత్వం శ్రద్ధ చూపించాలి

### అందరి ఆశీస్సులతో మళ్ళీ అధికారంలోకి వైసిపి : మాజీ ఎంపీ భరత్



రాజమహేంద్రవరం, మనం న్యూస్,మే 01: కార్మికుల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీయేనని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ అన్నారు. కార్మిక శక్తి లేనిదే దేశాభివృద్ధి లేదన్నారు. మేడే సందర్భంగా భరత్ రామ్ నేతృత్వంలో ట్రేడ్ యూనియన్ నాయకుడు వాసంశెట్టి గంగాధరరావు, సప్పా ఆదినారాయణ ఆధ్వర్యంలో స్థానిక కోటగుమ్మం సెంటర్ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి డీలక్స్ సెంటర్ వరకు కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు. తొలుత డా వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు చెప్పినట్లు పార్టీ పేరులోనే శ్రామిక ఇమిడి ఉన్న పార్టీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేసారు. వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రెండున్నరేళ్లు కరోనాతో పోయిందని, మిగిలిన రెండున్నరేళ్లు జగనన్న సహకారంతో చేయదగిన రీతిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేసానని అన్నారు. అందులో భాగంగా ఒకప్పుడు వర్షం వస్తే వైద్యానికి కూడా వీలులేని పరిస్థితుల్లో లేని ఈ ఎస్ ఐ ఆసుపత్రిని కేంద్ర ప్రభుత్వంతో పోరాడి వందకోట్లతో వందపడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దామని భరత్ అన్నారు. అయితే అక్కడ సౌకర్యాల కల్పన, సిబ్బంది నియామకం వంటి విషయాల్లో ప్రస్తుత ప్రభుత్వం దృష్టిపెట్టాలని ఆయన కోరారు. ఏదో విమర్శించడం కోసమో మరోదానికోసమో కుకుండా గత జగనన్న ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. మీ అందరి ఆశీస్సులతో మళ్ళీ వైసిపి అధికారంలోకి వస్తుందని, జగనన్న సీఎం అవుతారని భరత్ ధీమా వ్యక్తంచేశారు.

### కార్మిక హక్కులు రాస్తున్న చంద్రబాబు

### ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు : గౌతమ్ రెడ్డి

ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్ర చేసి, ప్రజల కష్టాలు స్వయంగా చూసిన జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక ఇచ్చిన హామీలు అమలు చేసారని ఆబీఅందులో భాగంగా పారిశుధ్య కార్మికుల జీతాలు 9వేలనుంచి 18వేలకు ఆతర్వాత 20వేలకు పెంచారని అన్నారు. అలాగే ఆటో కార్మికులకు, దర్జీలకు పదివేల రూపాయలు ఖాతాల్లో జమచేశారని, చేనేత కార్మికులకు 24వేల రూపాయలు ఖాతాల్లో వేశారని ఆయన అన్నారు. అందుకే జగన్మోహన్ రెడ్డి హయాంలో కార్మికుల ఉద్యమాలు లేవన్నారు. ఎన్నో హామీలతో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదని విమర్శించారు. అందుకే విద్యార్థులు ఉద్యమం చేసారని, యువజనులు ఉద్యమించారని, కార్మికులు ఉద్యమం చేస్తున్నారని, ఇక కర్శకులైతే సరేసరి అన్నట్లుగా ఉందని గౌతమ్ రెడ్డి పేర్కొన్నారు. కార్మికులను అక్కున చేర్చుకున్నదెవరో గ్రహించాలన్నారు. ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా చంద్రబాబు కార్మికుల హక్కులు కాలరాస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నో పోరాటాల ఫలితంగా కార్మికుల హక్కులు సాధించబడ్డాయని, అయితే ప్రస్తుతం కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకు రావడం శోచనీయమని గౌతమ్ రెడ్డి అన్నారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజానీకం రోడ్లపైకి రాబోతోందని అయన అన్నారు. దీంతో మోడీ ప్రభుత్వం వెనకడుగు వేయక తప్పదన్నారు. కులమత వర్గాలకు అతీతంగా భరత్ నాయకత్వంలో మే 20న నిరసన కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని గౌతమ్ రెడ్డి పిలుపు నిచ్చారు. రాబోయే రోజుల్లో ఈ రాజమండ్రిలో స్థిరమైన నాయకుడిగా భరత్ కి కార్మికలోకం యావత్తు అండగా నిలబడాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం జరిగిన భారీ ర్యాలీలో పెద్ద ఎత్తున ఆటో కార్మికులు, నగర వైస్సార్సీపీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పెద్దఎత్తున ఆటోలు పాల్గొన్నాయి.

## వచ్చే మార్చికల్లా గుడివాడలో ప్లైఓవర్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంకితమిస్తాం

- ఎంపీ వల్లభనేని బాలసౌరి
- ఎమ్మెల్యే రాము కూటమి నేతలతో కలిసి...రైల్వే గేట్లపై ప్లే ఓవర్ నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీ
- చిరకాల సమస్యను పరిష్కరిస్తున్న ఎంపీకు...
- గుడివాడ ప్రజల తరపున ధన్యవాదాలు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ,మే 1, మనం ప్రతినిధి : గుడివాడకు కీలకమైన రైల్వే గేట్లపై ప్లే ఓవర్ నిర్మాణ పనులు వచ్చే ఏడాది మార్చి కల్లా పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇస్తామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి తెలిపారు. గుడివాడ పట్టణంలో రైల్వే గేట్లపై నిర్మితమవుతున్న ప్లేవర్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నేతలతో కలిసి ఎంపీ బాలసౌరి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా నేషనల్ హైవే అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు ప్లై ఓవర్ నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. ప్లే ఓవర్ నిర్మాణ పనులకు సమస్యలు ఎదురైతే, తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఎంపీ సూచించారు. నిర్మాణ పనుల్లో అలసత్వం వస్తే సహించేది లేదని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎంపీ వల్లభనేని బాలసౌరి మీడియాతో మాట్లాడారు.... సంతృప్తికరంగ ప్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 60% పైగా నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. గుడివాడలోని రెండు రైల్వే గేట్లపై ప్లై ఓవర్ నిర్మాణం చాలా ముఖ్యమైనదని..... రోజుకు వందసార్లకు పైగా గేట్లు పడడంతో ప్రజలు పడే ఇబ్బందులు తనకు తెలుసని ఎంపీ అన్నారు.ప్రజల సమస్యలను పార్లమెంట్లో ప్రస్తావించి... కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి దృష్టికి ప్రజల ఇబ్బందులు తీసుకెళ్లి సాధించిన 330 కోట్ల కేంద్ర నిధులతో భూ సేకరణతో సహా ప్లై ఓవర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.ప్లై ఓవర్ నిర్మాణానికి ఒకటి రెండు చోట్ల అడ్డంకిగా ఉన్న భూ సేకరణ సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. ప్రధానంగా రైల్వే గేట్ల వద్ద నిర్మాణాలకు అనుమతుల మంజూరు కూడా త్వరలో పూర్తి కావస్తుందన్నారు. రానున్న పది మాసాలలోపు నిర్మాణ పనులు పూర్తి అవుతాయని, అనంతరం అందర్ పాస్ పనులు కూడా త్వరగతిన మొదలుపెడతామని ప్రజలకు ఎంపీ బాలసౌరి భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... గుడివాడ ప్రజల చిరకాల సమస్యలను పరిష్కరించిన ఎంపీ బాలశౌరికు ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ప్లై ఓవర్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఎంపీ, నిర్మాణ పనులకు ఎదురవుతున్న అడ్డంకులను పరిష్కరించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. నేడు ప్లైఓవర్ నిర్మాణ పనులు సంతృప్తిగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, నేషనల్ హైవే ఏఈ శరత్,ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరావు,కన్సల్టెన్సీ ఇంజనీర్ నిరంజన్ గుడివాడ పట్టణంలోని కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పాలకొల్లు లో 3,4 తేదీల్లో ఏపీ రాష్ట్ర స్థాయి లైన్స్ సమావేశం

### చైర్ పర్సన్ డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి వెల్లడి



పాలకొల్లు, మే 1,మనం ప్రతినిధి :పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు అడబాల గార్డెన్స్ భవనంలో ఈనెల 3,4 తేదీల్లో మల్టీకన్ పేరుతో రాష్ట్రస్థాయి లయన్స్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సమావేశ నిర్వహణ కమిటీ చైర్పర్సన్ డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి( బాబ్జి) వెల్లడించారు. స్థానిక అడబాల భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని ఆయన తెలిపారు. పెద్ద పెద్ద నగరాల్లో జరిగే సమావేశం పాలకొల్లులో జరగడం ఇదే ప్రథమ మని తెలిపారు. ఈ సమావేశంలో లైన్స్ అందరూ నేర్చుకోవడం సమాజ సేవ ద్వారా నాయకత్వం చేయడం యువత, మహిళలు సేవలు ద్వారా స్ఫూర్తిగా నిలవడానికి మార్గ నిర్దేశం జరుగుతుందని తెలిపారు. దాదాపు 500 మంది పై బడి లైన్స్ ఇక్కడికి రానున్నారని తెలిపారు. పెరడ్స్ 394 ఇక్కడ జరగడం కార్యక్రమం ఇదే ప్రథమం తెలిపారు. జిల్లా కలెక్టర్ నాగరాణి కూడా హాజరుకానున్నారని తెలిపారు. కావున ఈ సమావేశానికి లైన్స్ అందరూ పూర్తి స్థాయిలో హాజరై విజయవంతం చేయాలని డాక్టర్ బాబ్జి కోరారు. ఈ సమావేశంలో ఎం శ్రీరాం సురేష్, ఎన్ వి వి ఎస్ పాపారావు నాయుడు, జయ భారత రెడ్డి, ఎన్ అరుణ నాయుడు, కొమ్ముల మురళీకృష్ణ, పి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## ఉచిత చిత్రలేఖన, చేతివ్రాత శిక్షణ ప్రారంభం



రాజమహేంద్రవరం, మనం న్యూస్, మే 01 : మనం ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక గోకవరం బస్టాండ్ వద్దనున్న దామెర్ల రామారావు ప్రభుత్వ ఆర్ట్ గ్యాలరీలో ఈనెల 1వ తేదీ గురువారం నుంచి చిత్రలేఖన, చేతివ్రాత వేసవి శిక్షణ తరగతులు ప్రారంభించినట్టు వ్యవస్థాపకులు, కార్యదర్శి ఇజ్జిన వినోద్ కుమార్ తెలిపారు. ముందుగా ప్రఖ్యాత చిత్రకారుడు దామెర్ల రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎటువంటి వయో పరిమితి లేకుండా ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ఈ ఉచిత వేసవి శిక్షణ తరగతులు జరుగుతాయని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దామెర్ల కుటుంబం తరపున దామెర్ల ప్రేమ మాట్లాడుతూ చిత్రకళ ద్వారా మీ భావాలను వ్యక్తపరిచేందుకు అవకాశం ఉంటుందన్నారు. డిఆర్ఎం అకాడమీ కార్యదర్శి పీవీఎస్ కృష్ణారావు మాట్లాడుతూ పిల్లలు ఈ చిత్రకళ ద్వారా వికాసాన్ని పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ వేసవి శిబిరానికి విద్యార్థులను పంపిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.మనం ఆర్ట్స్ అకాడమీ మెంబర్ డాక్టర్ కేవన్ స్వామి, కేర్ టేకర్ ఎం.ఆదిలక్ష్మి, రిటైర్డ్ టీచర్ సూర్యనారాయణ, ఆర్ట్ గ్యాలరీ రిటైర్డ్ సిబ్బంది పి.వీరభద్రరావు, డాక్టర్ శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు. మనం ఆర్ట్స్ అకాడమీ ప్రెసిడెంట్ ఇజ్జిన నవీన కుమారి వందన సమర్పణ చేశారు.

## రాబందుల ముఠా పార్టీకి అధ్యక్షుడు జగన్ మంత్రి రామానాయుడు



పాలకొల్లు, మే 1,మనం ప్రతినిధి : రాబందుల ముఠా పార్టీకి అధ్యక్షుడు జగన్ అని, వైసీపీకి కాదని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మన మంత్రి మన రామానాయుడు కార్యక్రమంలో కోటి అరవై లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. జగన్ తీరు చూస్తే శవ రాజకీయాలు చేస్తున్నట్టుగా కనిపిస్తుందని, ఎక్కడ ఎవరు చనిపోయిన అక్కడకు వాలిపోతున్నారన్నారు. సింహాచలం ఆలయంలో ప్రకృతి విపత్తు వల్ల జరిగిన ప్రమాదాన్ని కూడా శవ రాజకీయంగా మాట్లాడడం సరికాదన్నారు. గుడ్ల కమ్మ, అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయిన సంఘటనలో మృతులు, తిరుపతిలో ఆక్సిజన్ అందక మృతిచెందిన సమయాల్లో జగన్ కనీసం సంఘటన ప్రాంతాలకు కూడా వెళ్లలేదన్నారు.గత ఐదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ తగలబడుతుంటే, నీరో చక్రవర్తిలా మద్యం డబ్బులు లెక్కపెట్టుకున్న జగన్ కి, జనాల సమస్యలపై మాట్లాడే అర్హత లేదన్నారు.భారీకేడ్లు, పరదాలు, 144 సెక్షన్, 30 యాక్టులు, ముందస్తు అరెస్టులతో, తాడేపల్లి కి బందీగా నాడు జగన్ పాలన సాగిందన్నారు.అమరావతి రాజధాని పునర్నిర్మాణం, రేపటి రోజు దేశ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని, ప్రధాని మోదీ చేతుల మీదగా ప్రారంభం జరగబోతుందన్నారు. ఈ కార్యక్రమానికి లక్షలాదిమంది ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారన్నారు.అమరావతి ఉద్యోగ, ఉపాధి కల్పనా కేంద్రంగా, సెల్ఫ్ ఫైనాన్స్ రాజధానిగా, లక్ష కోట్ల ఆదాయం అందించబోతుందన్నారు.రాజధాని రైతుల త్యాగంతో, ప్రతి పౌరుడు, గర్వించేలా ప్రపంచస్థాయి రాజధానిని చంద్రబాబు నిర్మించేందుకు శ్రమిస్తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు.విధ్వాంస పాలకుడి చేతిలో శిధిలమైన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి, స్వప్న సాకారం దిశగా అడుగులు వేస్తుందన్నారు.

## వృద్ధాప్య పింఛను పంపిణీ చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు, మే 1,మనం ప్రతినిధి :పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామంలో గురువారం ఉదయం వృద్ధాప్య పింఛన్ జలవనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు పంపిణీ ప్రారంభం చేసారు. పూలపల్లి లోన్ని ఒక వృద్ధురాలి ఇంటికెళ్లి, ఆమె సమస్యలు అడిగి తెల్సుకుని అనంతరం పింఛన్ పంపిణీ చేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ అంగర రామోహన్, మండల టీడీపీ అధ్యక్షులు కోడి విజయభాస్కర్, గ్రామ కార్యదర్శి పాలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలు అమలు చేయాలి



పాలకొల్లు, మే 1,మనం ప్రతినిధి 'కార్మిక చట్టాలు అమలు చేయాలని లేబర్ కోడ్లు రద్దు చేయాలని మేడే సందేశంగా సి. ఐ. టి. యు నాయకులు జవ్వాది శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మేడే సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద జెండాలు యర్రా కృష్ణారావు, సి. ఐ. టి. యు జెండా ను గుబ్బల సత్యనారాయణ ఆవిష్కరణ చేసారు. వీవర్స్ కాలనీ సిపిఎం జెండాను అరటకట్ల నారాయణమ్మ ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు కు కేంద్ర ప్రభుత్వం మంగళం పాడేందుకు కోడ్ లు తెస్తుందన్నారు. కార్మికులు, కర్షకులు, ఐక్యంగా తిప్పుకొట్టాలన్నారు. ఈ నెల 20న జరిగే దేశావ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలన్నారు. లేబర్ కోడ్ లు అమలలోకి వస్తే కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని శ్రీనివాసరావు అన్నారు. అనంతరం సంఘ కార్యాలయం నుండి కార్మికులు గాంధీ బొమ్మలు సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించినారు. గాంధీ బొమ్మలు సెంటర్ వద్ద చల్లా సోమేశ్వరరావు జెండావిష్కరణ చేయగా తలబత్తుల గంగరాజు సుందరయ్య విగ్రహం నకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం నకు . లక్ష్మి, నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, సబ్బు అంజలి, వేగి రాత్తయ్య, రెడ్డి అప్పారావు, గ్యాస్ వర్కర్స్ జిల్లా ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, పి. నాగరాజు, సూర్యారావు, వీరవల్లి సత్యనారాయణ, మల్లుల లక్ష్మీనారాయణ, ఆకుల ప్రసాద్, ఝాన్సీతదితరులు నాయకత్వం వహించారు.

## జిల్లాలో విజయవంతంగా సమ్మర్ క్లాస్‌లు

**రావుపాలెం జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు.**





రావులపాలెం మే 01 మనం న్యూస్. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మర్ క్లాస్‌లు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా తెలిపారు. రావుపాలెం జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్లాస్‌లను డీఈవో డాక్టర్ సలీం బాషా గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో బాషా మాట్లాడుతూ జిల్లాలో రాజోలు, అమలాపురం, ముమ్మిడివరం, కొత్తపేట, రావులపాలెం, మండపేట, ఏడిద, రామచంద్రపురంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల సహకారంతో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో బేసిక్స్ నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఆయా సబ్జెక్టుల్లో విషయ నిపుణులు స్వచ్ఛంధంగా తరగతులకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 24 నుంచి ప్రారంభమైన సమ్మర్ క్లాస్‌లు ఈ నెల 10వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ తరగతులకు స్వచ్ఛంధంగా హాజరవుతున్నారని, మే 10వ తేదిన సమ్మర్ క్లాస్‌లకు హాజరయ్యే విద్యార్థుల్లో మెరిట్ విద్యార్థులకు, స్వచ్ఛంధంగా బోధన చేస్తున్న ఉపాధ్యాయు లకు సర్టిఫికేట్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి సమ్మర్ క్లాస్‌లు ఏ విధంగా వినియోగించు కుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. సమ్మర్ క్లాస్‌లను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమ్మర్ క్లాస్‌లను అధిక సంఖ్యలో విద్యార్థులు వినియోగించుకోవడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల విద్యాశాఖాధికారులు ఆర్.నాగకుమార్, బి.శ్రీనివాసరాజు, పాఠశాల హెచ్ఎం జానకీదేవి, సీఆర్ఎంటీలు మల్లేశ్వరపు నాగరాజు, మొల్లేటి రాజేంద్రప్రసాద్, మారే శ్రీనివాస్, మారే రాజాబాబు తదితరులున్నారు.

మనం

శుక్రవారం 02 - 05 - 2025

# పీఎంశ్రీ పనులను వేగవంతం చేయాలి

**ఏఎంవో రాంబాబు.**



రావులపాలెం మే 01 మనం న్యూస్. పీఎంశ్రీ ఫేజ్1లో మంజూరైన పనులను వేగవంతం చేయాలని సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు సూచించారు. మండలంలోని వెదిరేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాలను ఏఎంవో రాంబాబు ఎంఈవో బి.శ్రీనివాసరాజుతో కలిసి గురువారం సందర్శించారు. పాఠశాలలో నిర్మించాల్సి ఉన్న రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, కిచెన్ గార్డెన్ ఫెన్సింగ్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన పాఠశాల హెచ్ఎం కె.నందిబాబు, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ ఎం.సుబ్బాయమ్మలకు సూచించారు. ఈ సందర్భంగా ఏఎంవో రాంబాబు మాట్లాడుతూ పీఎంశ్రీ ఫేజ్1, ఫేజ్2 ద్వారా జిల్లాలో 26 పాఠశాలలకు గాను రూ.4.01 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో సంబంధిత పాఠశాలల్లో కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లు, పాఠశాల ఆటస్థలాల్లో వాలీబాల్, ఖోఖో, షటిల్ కోర్టులతో పాటుగా రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే డ్రింకింగ్ వాటర్, కిచెన్ గార్డెన్ ఫెన్సింగ్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, ర్యాంప్స్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు పాఠశాల స్థాయిలో రూ.3,15,24,137ల పనులు పూర్తి చేశారన్నారు. రూ.85,56,863ల విలువైన పనులు జరగాల్సి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్ రావిరాల నేతృత్వంలో, జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా ఆధ్వర్యంలో పీఎంశ్రీ పనులపై ప్రతి వారం ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఫేజ్1కు సంబంధించిన సివిల్ వర్క్స్ ఈ వారాంతం లోగా, ఫేజ్2 పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట సీఆర్‌పీ మల్లేశ్వరపు నాగరాజు ఉన్నారు.

# అర్హులైన పేదలందరికీ పెన్షన్

**పిడింగొయ్యి గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల..**



రాజమహేంద్రవరం రూరల్, మనం న్యూస్, మే 01 :అర్హులైన పేదలందరికీ పెన్షన్ అందించే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. గురువారం పిడింగొయ్యి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో ఒకటైన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ పెన్షన్ పొందుతున్న భర్త చనిపోతే వారి పెన్షన్ భార్యకు బదిలీ చేస్తూ, ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్ష అరవై వేల మందికి అందిస్తున్నామని, అలాగే రూరల్ నియోజకవర్గానికి సంబంధించి రూరల్ మండలం, కడియం మండలం, వార్డులు కలిపి దాదాపు 500 పైచిలుకు అర్హులైన వారికి అందిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ని పెంచి ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని అన్నారు. ప్రతి పేదవాడికి న్యాయం చేకూరే విధంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, ఈ నెలలోనే తల్లికి వందనం, రైతు నేస్తం అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్రంలో 65 లక్షల మందికి 13 రకాల పెన్షన్లు అందిస్తున్నామని, రాష్ట్రమంతటా సమగ్ర సర్వే జరుగుతుందని, సర్వే అనంతరం అర్హులైన సుమారు నాలుగు లక్షల మందికి కొత్త పెన్షన్లు అందిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి ప్రభుత్వం ముందుకెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, మట్ట శ్రీను, ప్రత్యేక అధికారి జ్యోతి, ఎం.పీ.డీ.వో డి.శ్రీనివాసరావు, బొప్పన నాగేశ్వరరావు, బొప్పన శ్రీను, కోరాడ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సూరిబాబు, కందిరెల్లి సత్తిబాబు, మరుకుర్తి వెంకటేశ్వరరావు, ముప్పిడి రాంబాబు, మార్ని దొరబ్బాయి, వల్లెపల్లి ప్రసాద్ చౌదరీ (బాబుఖాన్) ,ఎడ్ల రామకృష్ణ, కాప శ్రీను, గెడ్డం ప్రభుదాస్,దేవరలంక మంగాయమ్మ, కేదారి, మట్ట నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిల ను గృహ నిర్బంధం చేయడం అమానుషం

**కొత్తపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ రౌతు ఈశ్వరరావు.**



రావులపాలెం మే 01 మనం న్యూస్. అమరావతి రాజధాని ప్రాంతంలో పర్యటన చెయ్యడానికి వెళుతున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను గృహ నిర్బంధం చేయడం పట్ల కొత్తపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రౌతు ఈశ్వరరావు (కాశీ) తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యం లో ఎవరైనా, ఎక్కడకు అయినా వెళ్లే హక్కు ఉందన్నారు. దుర్మార్గం గా పోలీసులు మహిళ అని చూడకుండా పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను బలవంతం గా గెంటడం పట్ల తీవ్రంగా నిరసిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. షర్మిల కు ఏదైనా హాని జరిగితే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందని డాక్టర్ రౌతు ఈశ్వరరావు (కాశీ ) హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేతలను అణగ తొక్కలని ప్రభుత్వం చూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంధ్రి శేషగిరిరావు, గిరి, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రచార కర్తగా నియమితులైన వంగ రవికుమార్ .



ఆగిరిపల్లి, మే 1 (మనం న్యూస్ )బీ భారతీయ అంబేద్కర్ సేన రాజ్యాధికారమే లక్ష్యంగా రాష్ట్ర సోషలిజం సాధించాలనే సంకల్పంతో నడుస్తుందని ఈ సంకల్పానికి నేను సైతం నడుంబిగించి లక్ష్యసాధనకు కృషి చేసేందుకు సంస్థ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్నానని వంగా రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 27వ తారీఖున విశాఖపట్నం లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశానికి హాజరై కేంద్ర రాష్ట్ర ప్రతినిధుల సమక్షంలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారని తెలిపారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీల హక్కులు, ప్రయోజనాలు కాపాడటం కోసం భారతీయ అంబేద్కర్ సేన మార్క్సిజం కోణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపించిన మార్గంలో క్రియాశీలకంగా పనిచేస్తూ భారతీయ అంబేద్కర్ సేన మరింత విస్తరించుకుంటూ శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఈ సందర్భంగా వంగా రవికుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ బీజేపీ మతతత్వ అజెండాను వ్యతిరేకిస్తూ ఈ దేశంలో అణగారిన వర్గాలు రాజ్యాధికారం చేపట్టేందుకు కృషి చేస్తున్న భారతీయ అంబేద్కర్ సేనలో పనిచేసే అవకాశం వచ్చినందుకు సంతోషపడుతూ తనని నమ్మి ఈ బాధ్యతలు అప్పగించిన అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని రవికుమార్ తెలిపారు.

# శ్రామికులే లేకపోతే దేశ నిర్మాణం లేదు

- ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము
- కార్మికుల దినోత్సవ...మేడే వేడుకల్లో పాల్గొన్న కూటమి నాయకులు...
- కార్మిక, కర్షక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలిపిన...నాయకులు





గుడివాడ, మే 1, మనం ప్రతినిధి : కార్మికుల శ్రమ శక్తి లేనిదే.... దేశ అభివృద్ధి ఉండదని ఎంపీ వల్లభనేని బాలసౌరి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడ తాలూకా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జైన్ సత్రంలో నిర్వహించిన కార్మిక దినోత్సవ మేడే వేడుకల్లో కూటమి నేతలతో కలిసి ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... కార్మిక వర్గాలకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర కీలకమన్నారు. కార్మిక, కర్షక శక్తి లేనిదే సమాజ నిర్మాణం ఉండదన్నారు.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం శ్రామికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కార్మిక వర్గాలకు పెద్దపీట వేసేలా కూటమి ప్రభుత్వం కోటి మందికి బీమా సౌకర్యం కల్పించడంతోపాటుగా, వారి అభ్యున్నతికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జగన్ హయాంలో కార్మిక వ్యవస్థని నిర్వీర్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో కార్మిక వ్యవస్థ తిరిగి ఊపిరి పోసుకుంటుందన్నారు. కార్మిక వర్గాల శ్రేయస్సుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లూరి డాల్ఫిన్, కార్యదర్శి పెనుమూడి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు గోకరకొండ హరినాథ్,కోశాధికారి మద్దాలి నాగరాజారావు, పెద్ద సంఖ్యలో కార్మికులు, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మార్కెట్లలో 3 వృద్ధి సాధించిన టాటా ఏఐజీబీ అంతగా సేవలందని మార్కెట్ల కోసం మెడికేర్ సెలెక్ట్ ఆవిష్కరణ

**1600ం ఆసుపత్రులతో ప్రాంతీయంగా పటిష్టమైన నెట్వర్క్**

**2025 ఆర్థిక సంవత్సరంలో రెండు రాష్ట్రాల్లో 97% క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి**

**14,500 మంది అడ్వైజర్లు, వారి కుటుంబాలకు విస్తృత ఆదాయ అవకాశాలు**

అమరావతి, మే 1 (మనం న్యూస్ ) : గత ఏడాది వ్యవధిలో 82,000 పైచిలుకు పాలసీదారులకు కవరేజీని అందించడం ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్వ్యాప్తంగా తమ రిటైల్ హెల్త్ పోర్ట్‌ఫోలియోలో 3 వృద్ధి సాధించినట్లు భారత్లో అగ్రగామి జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వెల్లడించింది. జాతీయ సగటు కన్నా ఆరోగ్య బీమా విస్తృతి తక్కువగా ఉంటున్న దక్షిణాది మార్కెట్లలో విశ్వసనీయమైన బీమా సాధనాలకు పెరుగుతున్న డిమాండ్కి ఈ వృద్ధి నిదర్శనంగా నిలుస్తుంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని 51 జిల్లాల్లో కంపెనీ తన కార్యకలాపాలను పటిష్టం చేసుకుంది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, వరంగల్, కరీంనగర్, నెల్లూరులో కీలక శాఖలను ఏర్పాటు చేసింది. టాటా ఏఐజీ నెట్వర్క్, 1,600 పైగా ఆసుపత్రులు, 14,500 అడ్వైజర్లతో సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య, బీమా సేవలను మరింత అందుబాటులోకి తీసుకొచ్చి, జీవనోపాధి అవకాశాలను కూడా సృష్టిస్తోంది.వైద్య బీమా సేవల లభ్యతను మరింతగా పెంచే దిశగా కంపెనీ కొత్తగా మెడికేర్ సెలెక్ట్ పేరిట, మారుతున్న కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా ఉండే సరళతరమైన, తక్కువ వ్యయాలతో కూడుకున్న హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టింది. జాతీయ స్థాయిలో సగటున వైద్యచికిత్సల ద్రవ్యోల్బణం 13 శాతం స్థాయిలో ఉండగా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లో 16 శాతానికి పెరిగిన నేపథ్యంలో ఈ పెను సవాలును అధిగమించేందుకు, కస్టమర్లకు కీలక పరిష్కారాన్ని అందించేందుకు ఈ సాధనం తోడ్పడగలదు.నవజాత శిశువుల నుంచి సీనియర్ల వరకు, ఎటువంటి వయోపరిమితి లేకుండా అన్ని వర్గాల కస్టమర్లకు అనువైనదిగా, అందుబాటు ప్రీమియంలతో ఉండేలా మెడికేర్ సెలెక్ట్ రూపొందించబడింది. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా మార్చుకోతగిన విధంగా ఇది ఉంటుంది. జీవితకాల యంగ్ ఫ్యామిలీ డిస్కౌంట్, 7.5% శాలరీ డిస్కౌంట్లాంటి ఉపయుక్తమైన ఫీచర్ల కారణంగా అన్ని రకాల ఆదాయవర్గాల వారు, జీవితంలో వివిధ దశల్లో ఉన్న వారికి ఇది అనువైనదిగా ఉంటుంది.గడిచిన మూడేళ్ళ ్లగా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లో క్యాన్సర్ చికిత్స కోసం ఆసుపత్రిలో చేరే ఉదంతాలు అగ్రస్థానంలో ఉంటున్నాయి. ఖర్చులు 25 శాతం పెరగ్గా, సగటు ట్రీట్మెంట్ వ్యయాలు రూ. 1.6 లక్షలకు చేరాయి.

# కాకినాడ జిల్లా మైనింగ్ అధికారులు ఎక్కడ.





గొల్లప్రోలు,మే1మనంన్యూస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అరుదుగా ఏర్పడే ఎర్ర కంకర నిలవలు గొల్లప్రోలుమండలం కొడవలి చందుర్తి దుర్గాడ గ్రామీణ ప్రాంతాలలో పుష్కలంగా ఉన్నందున కొంతమంది మట్టి మాఫియా దారులు అరుదైన ఎర్ర కంకర నిల్వలను కాకినాడ జిల్లా మైనింగ్ అధికారుల అండదండలతో మింగేస్తున్నారన్నఆరోపణలు వినిపి స్తున్నాయి నిరోధించాల్సిన మైనింగ్ స్పెషల్ స్కాడ్ సూపర్వైజర్లుసిబ్బంది రాము.యజ్ఞ.లాంటి మైనింగ్ వేటగా ళ్లు. ఖరీదైన ఘరానా దోపిడీకి అలవాటు పడి కొడవలి చెందుర్తి దుర్గాడ గ్రామ ప్రజలు సమాచారం అందిస్తున్న ఫోన్లను సైతం పట్టించుకో కుండా మా ఫోన్ నెంబర్లు ఎలా స్వీకరించారు అంటూ తిరిగి సమాచారం అందిస్తున్న ప్రజలను కించపరిచేవిధంగా కాకినాడ జిల్లా మైనింగ్ సూపర్వైజర్ స్పెషలిస్ట్ స్కాడ్ అధికారులు రాము. యజ్ఞ ప్రభుత్వ నిబంధనలకువిరుద్ధంగా వ్యవహరి స్తున్నారని మైనింగ్ అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇలాకలో కోట్ల రూపాయల గ్రావిల్ దోపిడీ యదేచ్ఛ గా స్వామిఅండ్ కో ప్రభుత్వం సంపదను నిలువు దోపిడీ చేస్తుంటే గొల్లప్రోలు మండలం కొడవలి చెందుర్తి దుర్గాడ ప్రజలు టిడిపి నుండి జనసేనకు వలస వచ్చిన మట్టి మాఫియా నాయకులపై పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు దీనికి ఉదాహరణ 2014 తెలుగుదేశం పార్టీ హయాంలో చందుర్తి టిడిపి నాయకుడు కత్తిపూడికి చెందిన ప్రముఖ వ్యాపారి పామాయిల్ తోటలోకి పెద్ద ఎత్తున చందుర్తిలో చెరువులు కొండలు గుట్టలు మింగేసాడన్న విమర్శలు అప్పట్లో గట్టిగా వినిపించడంతో అప్పటి పిఠాపురం శాసనసభ్యుడు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మట్టి మాఫియా తో సంబంధాలుపెట్టుకున్న కొంతమం ది నాయకులుగాచలామణి అవుతు న్న దొంగలను తెలుగుదేశం పార్టీ నుండి ఉద్వాసన పలకిన సంగతి సాక్షాత్తు టిడిపి అధినేత చంద్రబాబు దృష్టికి వెళ్లిన సంగతి తెలిసిందే 2024 అసెంబ్లీ ఎన్నికల ముందు వైసీపీ పార్టీ నుండి జనసేన పార్టీకి వచ్చిన వలసనేతలగారడీగా చందుర్తి కొడవలి దుర్గాడ ప్రజల నుండి వినిపిస్తున్నమాటదీనిపైకాసులకు కక్కుర్తి పడుతున్న కాకినాడ మైనింగ్ అధికారులు పనితీరు కంచె చేను మేసినట్లుగా ఉందని ప్రజలు ఆశ్చర్యానికి గురి అవుతున్నారు దీనిపై సంబంధిత జిల్లా కలెక్టర్ తదితర శాఖల యంత్రాంగం కొడవలి చెందుర్తి దుర్గాడ గ్రామాలలో జరుగుతున్నఅక్రమగ్రావిల్ తవ్వకాల ను నిరోధించే దిశగా చర్యలు చేపట్టాలని ఇక్కడ ప్రజలు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు

# జన గణన లో కులగణన చారిత్రాత్మక నిర్ణయం

**మోడీ కి ధన్యవాదాలు తెలిపిన తూర్పుగోదావరి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా**



రాజమహేంద్రవరం, మనం న్యూస్, మే 01 : జాతీయ జన గణన లో కుల గణన చేర్చుతూ నరేంద్ర మోడీ నేత్రుత్వంలో కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియచేస్తున్నామని బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపిశ్రీనివాస్ మాట్లాడుతూ ఇంతటి సాహసోపేతమైన చారిత్రత్మాకమైన నిర్ణయాన్ని తీసుకున్న ప్రధాని మోడీ కి ధన్యవాదములు తెలియచేస్తున్నామనినరేంద్రమోడీ పాలనలో పారదర్శతకు నిబద్ధతకు ఇది నిదర్శనమని, ఓబీసీ లో పుట్టి అందరి జీవన విధానాలు గుర్తెరిగిన ప్రధానిగా నరేంద్ర మోడీ అందరి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప నిర్ణయాలు తీసుకుంటున్నారని, నరేంద్ర మోడీ నేత్రుత్వంలో కేంద్ర కేబినెట్ తీసుకున్న ఈ గొప్ప నిర్ణయం ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. చిట్టచివరి వ్యక్తి వరకు సంక్షేమం చేరాలనే ఆలోచనతో అంత్యోదయ లక్ష్యంతో పని చేస్తున్న భాజపా నిబద్ధతకు అనుకూలమైన నిర్ణయమన్నారు. కుల గణన పై కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని, 1931 లో బ్రిటీష్ ప్రభుత్వం కుల గణన నిర్వహించాకా ఇప్పటి వరకు అధికారిక కుల గణన చేయలేదన్నారు . 94 సంవత్సరాలు ఈ విషయం పై ఆలోచన చేయని సందర్భంలో నరేంద్రమోడీ ప్రభుత్వం నిర్ణయం పారదర్శకతకు నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురగంటి సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ 70 సంవత్సరాలు దేశాన్ని పాలించి అధికారంలో వున్నపుడు ఏ నిర్ణయాలు తీసుకోకుండా ప్రతిపక్షంలో వున్నపుడు ర్యాలీలు యాత్రలు చేసి మ్యానిఫెస్టోల్లో చేర్చుతూ రాజకీయాలు చేస్తుంది కానీ భారతీయ జనతా పార్టీ ఇది ఒక సామాజిక స్పృహగా అంత్యోదయ లక్ష్యంగా చూసిందన్నారు. 2010 లో రాజకీయ లబ్ది కోసం యుపిఎ హయాంలో సామాజిక ఆర్ధిక మరియు కుల గణన ఎస్.ఇ.సీ.సీఏర్పాటు చేసి డేటా విడుదల చేయకుండా పారదర్శత నిబద్ధత లేకపోవడం వలన విఫలం అయ్యిందని ,నరేంద్ర మోడీ ప్రభుత్వం నిబద్ధత పారదర్శకత తో శాశ్వత పరిష్కారాల ద్వారా ముందుకు వెళ్తుందన్నారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్యసాయి రామ్ మాట్లాడుతూ సబ్కాసాత్ , సబ్కావికాస్‌సబ్కా విశ్వాస్ , సబ్కా ప్రయాస్‌మరింత న్యాయం సమగ్ర భారత దేశం ముందుకు సాగుతున్న ఈ తరుణంలో నరేంద్రమోదీ పరిపాలన లో బిజెపి నాయకునిగా ఓబీసీ మోర్చా లో పని చేస్తూ బిసి సమాజం అభివృద్ధి కోసం పని చేస్తున్న వ్యక్తిగా గర్వపడుతున్నానన్నారుపత్రికా ప్రకటన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సిపల్లి హారిక ,పార్లమెంట్ కన్వీనర్ పడాల నాగరాజు , అసెంబ్లీ కన్వీనర్ యెనుముల రంగారావు , జిల్లా ప్రధాన కార్యదర్శి బూరా రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2025' పోటీ ప్రారంభం




గాంధీనగర్ మే 1 మనం న్యూస్: భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ 'సాల్వ్ ఫర్ టుమారో' కార్యక్రమం నాల్గవ ఎడిషన్‌ను ఆవిష్కరించింది. ఇది సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా సమాజంలోని కొన్ని ముఖ్యమైన సవాళ్లను పరిష్కరించడానికి విద్యార్థులను వినూత్న పరిష్కారాలను రూపొందించడానికి ప్రేరేపించడానికి ఈ దేశవ్యాప్త పోటీ రూపొందించబడింది. సామ్‌సంగ్ 'సాల్వ్ ఫర్ టుమారో 2025' మొదటి నాలుగు విజేత జట్లకు వారి ప్రాజెక్టుల ఇంక్యుబేషన్‌కు మద్దతు ఇవ్వడానికి రూ.1 కోటి అందిస్తుంది. అలాగే సామ్‌సంగ్ ఉన్నతాధికారులు, ఐఐటీ ఢిల్లీ అధ్యాపకుల నుండి ఆచరణాత్మక నమూనా తయారీలో మద్దతు, ఇన్వెస్టర్ల సంబంధాలు, నిపుణుల మార్గదర్శకత్వం లభిస్తాయి. ఈ విధమైన గుర్తింపు అనేది పోటీలో రాణించడమే కాకుండా సమస్యలను అధిగమించే పరిష్కారాలను పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను చాటి చెబుతుంది. అంతిమంగా భారతదేశం అంతటా కమ్యూనిటీలను రూపొందించడంలో కీలకపాత్ర పోషించే ఉన్నతస్థాయి, సుస్థిర వెంచర్‌లుగా అభివృద్ధి చెందుతుంది.

మనం

శుక్రవారం 02 - 05 - 2025

## విజయవాడకు 3-స్టాప్ బైపాస్
## ఇంద్ర ఏ.సి నూతన సర్వీసు ప్రారంబించిన ఎమ్మెల్యే



అమలాపురం మే 1 మనం ప్రతినిధి అమలాపురం నియోజకవర్గం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు సూచన మేరకు కోనసీమ జిల్లా ప్రయాణికుల సౌకర్యార్థం అమలాపురం డిపో నుంచి విజయవాడ కు 3- స్టాప్ బైపాస్ నూతన ఇంద్ర ఏ.సి సర్వీసు వయా నడిపూడి,ముక్కామల మీదుగా కొత్తపేట,రావులపాలెం,తణుకు బైపాస్ 3 పరిమిత స్టేజిలతో ప్రయాణ సమయం తగ్గించి నూతనంగా ఇంద్ర సర్వీసును ఏర్పాటు చేయడం జరిగిందని అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి రాఘవ కుమార్ తెలిపారు.గురువారం అమలాపురం బస్ డిపో ప్రాంగణంలో ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు జెండా ఊపి నూతన సర్వీస్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు అవసరాలు దృష్టిలో ఉంచుకుని నూతన సర్వీస్ ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .కోనసీమ జిల్లా ప్రజారవాణాధికారి రాఘవ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సర్వీసు అమలాపురం లో ఉదయం 05:30 గం.లకు బయలుదేరి తిరిగి విజయవాడ నందు ససాయంత్రం 05:15 గం లకు బయలుదేరి అమలాపురం చేరునని, ఉద్యోగులు మరియు విద్యార్థులకు ఈ సర్వీస్ అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. ఈ 3 స్టాప్ సర్వీస్ కు అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం 2511, 2602 సర్వీసు నెంబర్లతో ఆన్లైన్లో అందుబాటులో ఉంచామని, ప్రయాణికులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణ మూర్తి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, అమలాపురం డిపో సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెపరెపలాడిన ఎర్ర జెండా ఘనంగా మే డే వేడుకలు



కాట్రేనికోన మే 1 మనం న్యూస్ కాట్రేనికోన మండలంలో మే డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మే డే సందర్భంగా 16 చోట్ల జెండా ఎగరవేయడం జరిగింది. ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాట్రేనికొన విగ్నేశ్వర తాపీ వర్కర్స్ భవన నిర్మాణ కార్మిక సంఘం, పల్లంకురు భ వనిర్మాణ కార్మిక సంఘం, శ్రీ సూర్య పెయింటింగ్ వర్కర్స్ యూనియన్, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్, కొబ్బరి దింపు, ఒలుపు , అంగన్వాడి, ఆశ, స్కూల్ కంటేజెంట్ వర్కర్స్, మిడ్డే మిల్, నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని మేడే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్ బహిరంగ సభల్లో ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. ప్రతి సంఘం నుండి నాయకులు ఆ రంగ సమస్యలు ప్రభుత్వా విధానాల వల్ల ఎదుర్కొన్న సమస్యలపై ఐక్యంగా పోరాడాలని సంఘ నాయకులు మాట్లాడారు. మే 20వ తేదీ జరగబోయే దేశవ్యాప్త సమ్మెను ఇదే రీతిలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి దుర్గా ప్రసాద్ పిలుపునివ్వడం జరిగింది. విత్తనాల రాంబాబు, బడుగు భీమేశ్వరరావు అధ్యక్ష వహించారు బొక్క శ్రీనివాస్ రావు, సుంకర ప్రవిత్ర, కుమార్, సుంకర శ్రీనివాస్ బడుగు భీమేశ్వర రావు, గంజా సత్తిబాబు, జగడం చినబాబు, వజ్రపు సూర్య రమేష్ కృష్ణ, విప్రర్తి మోహన్ రావు, మహేశ్వరీ, గొడ్డ దుర్గ, మొల్లట్టి వెంకట లక్ష్మి, వజ్రపు వెంకట రమణ, మరిడేష్, కర్రీ శ్రీనాస్ వర్మ, వనచర్ల రాంబాబు, రేవు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే
## లక్ష్యం తో బహిరంగ మార్కెట్ ను ప్రోత్సహించాలి

**జే సి టీ నిషాంతి**



అమలాపురం మే 1: మనం ప్రతినిధి రైతు సంక్షేమమే పరమావధిగా ప్రస్తుత రబీ సీజన్లో జిల్లా ఉత్పత్తిలో ప్రభుత్వ పరంగా కొనుగోలుకు నిర్దేశించిన 34% టార్గెట్ సరిపోని కారణంగా ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే లక్ష్యంతో బహిరంగ మార్కెట్ ను పూర్తిగా ప్రోత్సహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి మిల్లర్లను కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్లు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పన బహిరంగ మార్కెట్ ను ప్రోత్సహించే సూచనలు ఇత్యాది అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ సీజన్లో ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ సరిపోవడంలేదని టార్గెట్ ను పెంచాలని కోరుతూ రాష్ట్రస్థాయి అధికారులకు విన్నవించడం జరిగిందని మిల్లర్లకు సూచించారు. అదేవిధంగా మిల్లర్ల ప్రతినిధులు కూడా ప్రభుత్వాన్నీ టార్గెట్ పెంచాలని తమ వంతుగా కోరాలన్నారు. రబీ సీజన్లో ఏ ఒక్క రైతుకు నష్టం వాటిల్లకుండా బహిరంగ మార్కెట్లో గిట్టుబాటు ధరలు కల్పించేందుకు ప్రభుత్వ అధికారులు మిల్లర్లు సమన్వయంతో పాటుపడాల్సిన ఆవశ్యకత నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికై ఎంతగానో పాటుపడుతోందని ఆ దిశగా అందరూ సహకరించాలని కోరారు. జిల్లాలో ఐదు లక్షల 80 వేల మెట్రిక్ టన్నులు దిగుబడి అంచనా వేయడం జరిగిందని దీనిలో 34 శాతం టార్గెట్ మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని అధికారులు మిల్లర్ల అభ్యర్థనల మేరకు కొంతమేర టార్గెట్లను పెంచే అవకాశం ఉందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్ ద్వారా విక్రయించుకునే వెసులుబాటును కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అవసరమైన సూచనలు సలహాలు అందించాలని మిల్లర్లను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ ఎం బాల సరస్వతి, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి లక్ష్మీనారాయణ మిల్లుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి లో సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ



జీలుగుమిల్లి,మే 1(మనం న్యూస్):ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మండలంలోని ఎనిమిది గ్రామాలలో జెండా ఆవిష్కరణలు నిర్వహించగా,రాచన్న గూడెం కామయ్యపాలెం,లక్ష్మీపురం, అంకంపాలెం, ములగలంపల్లి గ్రామాల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు చేశారు.మండల కేంద్రంలో సి.ఐ.టి.యు అన్ని అనుబంధ సంఘాల సభ్యులు ర్యాలీ నిర్వహించి సభలో పాల్గొన్నారు. అనంతరం మజ్జిగ,బిస్కెట్లు,చాక్లెట్లు,అరటి పళ్ళు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో సి.ఐటి.యు మండల కార్యదర్శి చిట్టిబొమ్మ కొండలరావు,సి.పి.ఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావులు మాట్లాడుతూ కార్మిక చట్టాలు అమలు చేయాలని,రైతులకు మద్దతు ధర ప్రకటించాలని,లేబర్ కోడ్ లు రద్దు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు సిరిబత్తుల సీతారామయ్య,అంగన్వాడీలు వి.నాగమణి, పూర్ణావతి, ఎస్తేరు,వెంకాయమ్మ,ఝాన్సీ,జ్యోతి,అరుణ,మంగ,సత్యవతి,బిల్డింగ్ వర్కర్స్ పల్లంటి రాంబాబు,షేక్ మస్తాన్,షేక్ సంషేర్ భాష,రహమతుల్లా,జక్కుల శేఖర్ రైతు నాయకులు సుంకవల్లి శేషగిరి,దాసరి రామారావు సొసైటీ ఉద్యోగులు పసుపులేటి కృష్ణమోహన్,ఆశా వర్కర్ రమణ,సిపిఎం మండల సభ్యురాలు కారం దుర్గ,ఐద్వా మండల కార్యదర్శి నేలటూరి నిర్మల,కారం మల్లు, దొరకాసుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## బి జె పి కార్యకర్తల ప్రవర్తన వీధిరౌడిల్లాఉంది

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లు కృష్ణ**



హనుమాన్ జంక్షన్ :మే 1 మనం న్యూస్ప్రధాని నరేంద్ర మోడీ ఏ ముఖం పెట్టుకుని అమరావతికి వస్తున్నారని పదేళ్ల క్రితం తెలుగుదేశం పాలనలో శంకుస్థాపన సందర్భంగా మట్టి నీరు ఇచ్చి వెళ్లారని 10 సంవత్సరాల తర్వాత సున్నం వేయడానికి వస్తున్నారా అని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడటం నూటికి నూరు శాతం నిజమేనని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పిసిసి అధ్యక్షురాలు స్పందన పై బిజెపి బిజెవైఎం, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ పై పిసిసి అధ్యక్షురాలిపై దాడికి ప్రయత్నించడం సిగ్గుచేటని అన్నారు.ఒక మహిళ అని చూడకుండా బీజేపీ కార్యకర్తల ప్రవర్తన వీధి రౌడీల్లా ఉందని అన్నారు. స్వతంత్ర సంగ్రామంలో ఎంతో విశిష్టత ఉన్న ఆంధ్ర రత్న భవన్ పై దాడి అంటే సాక్షాత్తు జాతిపిత పై దాడి అని అన్నారు. స్వాతంత్ర సంగ్రామం ఏమాత్రం తెలియని వారి చేష్టలు ఇలానే ఉంటాయన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరచి బిజెపి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అమరావతికి జరిగిన అన్యాయాన్ని గ్రహించాలని కోరారు. ప్రధాని మోదీ తప్పును పునరావృతం కాకుండా కేవలం పునః శంకుస్థాపన మాత్రమే కాకుండా ఐదు లక్షల కోట్లు ప్యాకేజీ ఇచ్చి రాష్ట్రాన్ని కాపాడాలని గొల్లు కృష్ణ కోరారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు ఒక మహిళ అయి ఉండి పిసిసి అధ్యక్షురాలి పై దాడి ఆంధ్ర రాష్ట్ర మహిళలపై దాడి అని ఇప్పటికైనా బేషరతుగా క్షమాపణ చెప్పాలని గొల్లు కృష్ణ డిమాండ్ చేశారు.

## పోలవరంలో ఘనంగా మే డే దినోత్సవ వేడుకలు.



పోలవరం, మే 1( మనం న్యూస్):కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందని పార్టీ మండల కార్యదర్శి కారం భాస్కర్ అన్నారు. మండల వ్యాప్తంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.మండలంలో స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట ,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జెండాను మండల కార్యదర్శి కారం భాస్కర్ ఆవిష్కరించారు. కార్మిక హక్కుల సాధన,ఎనిమిది గంటల పని విధానం కోసం మేడే ఆవిర్భవించిందని. మే డే స్ఫూర్తిని కాపాడుకోవడం ద్వారానే కార్మిక హక్కులు రక్షించబడతాయని సిఐటియు మండల కార్యదర్శి పిఎల్ఎస్ కుమారి అన్నారు. మే డే ని పురస్కరించుకుని ఆశ వర్కర్లు, అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ మరియు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎర్ర జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొరగం భూ చంద్రావు, సముద్రాల సాయి కృష్ణ, ఆశ వర్కర్లు పాల్గొని కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పలు నినాదాలు చేశారు.

## మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం ఉద్యమిద్దాం.

**సిఐటియు ఆధ్వర్యంలో ఉత్సాహవంతంగా సాగిన మేడే ప్రదర్శన, సభ**

**వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు**





కుక్కునూరు, మే 1 (మనం న్యూస్): కార్మిక హక్కుల కోసం మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దాం అని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ అన్నారు. గురువారం 139వ మేడే సందర్భంగా కుక్కునూరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో జి.సి.సి హమాలి పాయింట్ నుండి మెయిన్ సెంటర్ మీదగా విద్యుత్ కార్యాలయం,కిష్టారం మీదగా చర్చి హాస్టల్ వద్దకు ప్రదర్శనగా వెళ్లి,భవన నిర్మాణ కార్మికులు,ప్రజా సంఘాలు కార్యాలయం, అంగన్వాడీ, ఆశా,లారీ,యాణిమేటర్లు కేంద్రాలు వద్ద జెండా ఆవిష్కరణలు చేశారు. ప్రజా సంఘాలు కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాని ఎంపిడిఓ రిబ్బేన్ కట్ చేసి ప్రారంభించారు. మేడే సందర్భంగా నిర్వహించిన ఆటలు పోటీల్లో గెలుపొందిన వారికి రైల్వే గంజి రాజు బహుమతులు అందజేశారు. అనంతరం చర్చి హాస్టల్ నిర్వహించిన సభలో సాయికిరణ్ మాట్లాడుతూ పెట్టుబడిదారి ప్రపంచానికి పుట్టినిల్లు అయిన అమెరికాలో దాదాపు 139 ఏళ్ళ క్రితమే శ్రమ దోపిడి కార్మికులు ఉద్యమించినారు. తరతరాలు దోపిడిపై తిరుగుబాటు జరిగినప్పుడు చిందిన వెచ్చని నెత్తురు కేతనమై ఎగిసింది. 1886 మే 1 అమెరికాలోని (చికాగో) నగరం కార్మికులు దుర్భర పరిస్థితి అనుభవిస్తున్న రోజులు అవి కార్మికులు రోజుకి 18 నుండి 20 గంటలు పనిచేస్తున్న దోపిడి కాలం అది పారిశ్రామిక విప్లవ ప్రారంభ దినాలలో, శ్రామికులు బానిసలుగా శ్రమించే వారు పాశ్రామిక వేత్తలు అధిక లాభాల కోసం 6,7 ఏళ్ళ పిల్లలతోను, మహిళలతోను, ఫ్యాక్టరీలలోను, గనులలోను పనిచేయించే వారు. కార్మికులు చాకిరి కొలుములలో కుతుకుతలాడిపోయినా పట్టించుకున్న నాదుడే కనిపించలేదు. ఆ దోపిడి నుండి తిరుగుబాటు అగ్గిరాసుకుంది. రోజుకి 8 గంటలు పని విధానం కోసం చికాగో కార్మికులు 1886 మే 1న ఉద్యమించారు. శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఐక్యమైన కార్మిక వర్గం చికాగో నగర విధుల్లో తమ హక్కులు కోసం నినదించింది ఈ పోరాటం, ఉద్యమం పెట్టుబడుదారులకి కాల్పులు జరిపించారు. ఈ కాల్పుల్లో కొంత మంది కార్మికులు పోలీసులు తూటాలకు బలి అయ్యారు. ఆ రోజు జరిగిన పోరాటంలో కార్మికుల యొక్క రక్తంతో తడిసిన ఎర్రజెండ ఏర్పాటు జరిగినది. ఆ రోజే కార్మికవర్గం చైతన్యం వెల్లువిరిసింది. చికాగో నగర వీధులలో ఉత్సాహవంతంగా కార్మికులు కదం తొక్కారు. ఆ రోజే ప్రపంచ కార్మిక దినోత్సవంగా "మేడే" ప్రసిద్ధికెక్కింది. ఏ దేశంలోనైనా సమాజ మార్పుకు చోదక శక్తి కార్మికవర్గమే, మన లాంటి వెనుకబడిన దేశాలలో కార్మికులు మరింత బాధ్యతగా వ్యవహించాల్సి ఉంటుంది. మెరుగైన సమాజం కోసం కార్మికవర్గం దీక్ష పూనాలి. ఆ మహత్తర సంకల్పంతోనే ముందుకు సాగాలని అన్నారు. ఈ మేడే కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు,సీపీఎం మండల కార్యదర్శి భయ్యాన శ్రీను,సిఐటియు మండల కోశాధికారి బాడీస సుజాత ఉపాధ్యక్షులు షేక్ వలి పాషా, సహాయ కార్యదర్శులు మెడవరపు రమాదేవి, తిరోజుల సురేష్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శి శ్యామల లక్ష్మణ్ రావు,పట్ల లక్ష్మయ్య నాయకులు షేక్ సలీమ్ పాషా, పరిటాల సతీష్,మహమ్మద్ వలిపాషా,అన్నపూర్ణ, శ్రావణి,రమణ,ఈశ్వరమ్మ,కడారీ తిరపతయ్య, కారం రమేష్,డివైఎఫ్ఐ నాయకులు పులదాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల రద్దుకు నేటి ప్రభుత్వాల కుట్ర

**మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ పతాక ఆవిష్కరణ**

**అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను నేటి ప్రభుత్వాలు అమలు చేయడం లేదని ( ఏఐటియుసి ) నగర ప్రధాన కార్యదర్శి ఎం.సాంబశివరావు అన్నారు.**



విజయవాడ సెంట్రల్ 1( మనం న్యూస్ ) గురువారం 139 వ మే డే సందర్భముగా మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉన్న ఏఐటీయూసీ అరుణ పథకాన్ని ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం వెంటనే కనీస వేతనం రూ. 26000 చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రములో కూటమి ప్రభుత్వం వచ్చిన పారిశుద్ధ కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. తదుపరి విజయవాడ మున్సిపల్ వర్కర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దే రాజా మాట్లాడుతూ 2024 మార్చి నుంచి ఆప్కాస్ లో పేర్ల నమోదు ప్రక్రియ నిలిచిపోవడంతో ఉన్న కార్మికులపై పని భారం పడుతుందన్నారు. పదవి విరమణ చేసిన కార్మికులు, మరణించిన వారి స్థానంలో కొత్తవారిని తీసుకోకపోవడంతో ఉన్న వారిపై పని ఒత్తిడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్కర్ యూనియన్ నగర అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, అధ్యక్షులు జక్కి జేమ్స్ తదితర పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా వెల్వడం
## పూర్వ విద్యార్థుల చలివేంద్రము లో మజ్జిగ పంపిణీ



మైలవరం మే 1 మనం న్యూస్:స్థానిక మండలం వెల్వడం గ్రామంలో లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1987-1992 వరకు చదువుకొన్న పూర్వపు విద్యార్థుల సంఘం సహకారముతో వెల్వడం మెయిన్ సెంటర్ నందు నిర్వహిస్తున్న కూలింగ్ మంచి నీటి చలివేంద్రం వద్ద కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని 1200 మంది కి పైగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని విద్యార్థి సంఘం నాయకులు గూడూరు నాగి రెడ్డి తెలిపారు. స్వర్గీయ కుడుముల తిమ్మా రెడ్డి (రిటైర్డ్ ఎలక్ట్రికల్ డి ఈ ఖమ్మం) జ్ఞాపకార్థం వారి పెద్ద కుమారుడు కుడుముల అనిల్ కుమార్ రెడ్డి (యూఎస్ఎ) డిడిఎస్, ఎంఎస్, సీఈవో, ఏకే డెంటల్ ఎల్ఎల్ సి సహకారం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా లకిరెడ్డి చిన్న పుల్లా రెడ్డి (యూఎస్ఏ) విచ్చేసి మజ్జిగ పంపిణీ ని గావించారు. ఆటో, ఆర్టీసీ బస్సు లలో ప్రయాణీకులు, ద్విచక్ర వాహనదారులు కూడా మజ్జిగ తాగి ప్రయాణ బడలిక తీర్చుకొన్నారు. వృధులు, మహిళలు, పిల్లలు మజ్జిగ తో దప్పిక తీర్చుకొన్నారు. ఈ సందర్భంగా చిన్న పుల్లా రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం లో రోజు చల్లటి మంచి నీటి చలివేంద్రం తో పాటు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని అన్నారు. పల్లబోతుల గోపాల్ మాస్టారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరిని కలుపుకొని ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడంలో గూడూరు నాగిరెడ్డి కృషి చాలా గొప్పదని కొనియాడారు. మజ్జిగ పంపిణీ చేయడానికి దాతలు ముందుకు వస్తే ప్రతి రోజు నిర్వహిస్తామని పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. మజ్జిగ పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన కుడుముల అనిల్ కుమార్ రెడ్డి ని గూడూరు నాగి రెడ్డి అభినందించారు. సంఘం తరుపున తాళ్లూరి మురళి, అంబటికేశవ రావు, ఆనం వెంకటేశ్వర రావు, వేముల సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ



కైకలూరు, మే 1, మనం ప్రతినిధి : కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ కైకలూరులో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు తుపాకుల సోమాచారి ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా సోమాచారి మాట్లాడుతూ పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్ర మూక భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని అన్నారు. ఈ దాడికి బాధ్యులైన వారిపై అలసత్యం చేయకుండా ప్రధాని మోడీ కఠిన చర్యలు తీసుకోవాలని, తద్వారా ఇలాంటి చేష్టలకు పాల్పడితే భారత్ ఎంత మాత్రం ఉపేక్షించేది లేదని గట్టి సందేశాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకోబోయే చర్యలకు తమ నుంచి వంద శాతం మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

## కార్మికుల అభ్యున్నతికి భరోసా





కైకలూరు, మే 1,మనం ప్రతినిధి : కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరించి కార్మికుల పెద్ద పండుగగా జరుపుకున్నారు. అనంతరం కైకలూరు మెయిన్ రోడ్డు ప్రధాన వీధులు మీదిగా మాగంటి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మే డే కార్మికుల ప్రదర్శనలో వినూత్నంగా కార్మికులు ప్రజల సమస్య పట్ల ప్రదర్శనలో పాల్గొనడం చూసి, ప్రజలు వారిని విశ్లేషంగా తిలకించారు. గ్రామ సర్పంచ్ మేరీ నవరత్నకుమారి మాట్లాడుతూ కార్మికుల వర్గాలకు మేడే శుభాకాంక్షలు తెలుపుతూ సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర కీలకమన్నారు. కార్మిక, కర్షక శక్తి లేనిదే సమాజ నిర్మాణం ఉండదన్నారు. కూటమి ప్రభుత్వంలో శ్రామికుల సంక్షేమమే ధ్యేయంగా కార్మిక వర్గాలకు పెద్ద పేట చేసేలా కూటమి ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించడంతో పాటుగా, వారి అభ్యున్నతికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కోరుకొల్లు రోడ్డులో కార్మికులకు సంబంధించిన భవనాన్ని నాయకులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరు బోయిన శ్రీనివాసరావు ( బి ఎస్ ఆర్) మాట్లాడుతూ కార్మిక సోదరులు అన్నదమ్ముల కలిసి సుఖ సంతోషాలతో ఉండాలనికోరారు. కార్మికుల పిల్లల చదువులకు ఫీజు విషయంలో గాని ఆర్థికంగా కానీ ఏ అవసరము వచ్చిన నేను మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామనగరువు సర్పంచ్ జన్మదిన వేడుకలు





అమలాపురం మే 1 మనం ప్రతినిధి అమలాపురం మండలం కామనగరువు పంచాయతీ గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు కామనగరువు నందు గురు వారం ఘనంగా జరిగాయి. అరుణ కుమారి జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు అభిమానులు పూలమాలలు పుష్ప గుచ్ఛాలు అందించి శు భాకాంక్షలు తెలియజేసారు . ఎర్ర వంతెన వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. వారి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు.అరుణ కుమారిచేత కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేసారు. జన్మదిన వేడుకలు సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు నూతన వస్త్రాలు నిరాశ్రయులకు అన్నదానము వంటి సేవా కార్యక్రమాలు జరిపించారు.ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులకు అలాగే గ్రామ పంచాయతీ పాలకవర్గ సిబ్బందికి సచివాలయ సిబ్బందికి అభిమానులకు శ్రేయోభిలాషులకు ప్రత్యక్షంగా పరోక్షంగాను శుభాకాంక్షలు అందజేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకేట్స్ పంపినిచేసిన లంక లితీష్

**మే డే సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన లంక లితీష్.**





మైలవరం మే 1 మనం న్యూస్:గ్రామంలో మే డే సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉపాధి హామీ పనులకు వెళ్ళిన చిన్న హరిజనవాడ, దర్గా, నల్లకుంట దగ్గర చేస్తున్నా సుమారు 500మంది కూలీలకు మజ్జిగ ప్యాకేట్స్ ను లంక లితీష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయుకులు, కార్యకర్తలు, తెలుగుయువత, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతి పున ప్రారంభం
## కార్యక్రమానికి బయలుదేరిన అధికారుల బృందం..




పోలవరం,మే1(మనం న్యూస్): అమరావతిలో మే 2న జరిగే అమరావతి పున ప్రారంభం కార్యక్రమానికి పోలవరం మండలం నుండి అధికారుల బృందం బయలుదేరి వెళ్లారు. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి విచ్చేసే కార్యక్రమానికి మండలం నుండి రెండు బస్సులలో ప్రగడ పల్లి,పోలవరం పాయింట్ల నుండి లిజనింగ్ అధికారి, మొదలైజేషన్ అధికారులతో పోలవరం మండల అభివృద్ధి అధికారి చెరుకూరి శ్రీనివాస్ బాబు బయలుదేరి వెళ్లారు. వెళ్లిన వారిలో పోలవరం పంచాయతీ కార్యదర్శి వై.కొండలరావు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు,టిఏ వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

మనం

శుక్రవారం 02 - 05 - 2025

# తెలుగు నాడు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

ఇబ్రహీంపట్నం, మే1, మనం న్యూస్ తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం (బి -1245), తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం (కె-215) ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులగా పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితమ్మ , మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ లకు యూనియన్ నాయకులు కార్మికులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కార్మిక పతాకాలను ఆవిష్కరించారు. ఈ సభలో మంత్రి ఎస్. సవితమ్మ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వమని కార్మికుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేకమైన పథకాలను రూపొందించి అమలు చేయబోతున్నారని తెలిపారు. కొత్త కొత్త పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేయుచున్నారు అని తెలియజేశారు. మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వి టి పి ఎస్ లో పనిచేయుచున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసే విషయమై నిరంతర కృషి చేస్తున్నామని విద్యుత్ శాఖ, ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లి



కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని కోరమని కార్మికులకు తెలియజేశారు . సంస్థలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న పీస్ రేటు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా 800 మెగావాట్ల ప్లాంట్ లో మరియు పాత ప్లాంట్ లో ఖాళీగా ఉన్న స్థానాలలో వీరిని నియమించే విధంగా యాజమాన్యంతో ప్రభుత్వం తో మాట్లాడి కాంట్రాక్టర్ల వద్ద పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఇంకా సంస్థలో ఉన్న స్థానిక సమస్యలపై శాసనసభ్యులు పరిష్కార దిశగా తీసుకువెళ్తామని హామీ ఇచ్చారని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాస్ , జనసేన మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , తెలుగుదేశం పార్టీ నాయకులు కౌన్సిలర్లు, తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్వతనేని సాంబశివరావు, తెలుగు నాడు రాష్ట్ర జన్కో అధ్యక్షులు ఆలపాటి శివ నాగేశ్వరావు, తెలుగునాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు దర్శనపు స్వతంత్రకుమార్ మందడపు దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆకునూరి రత్న శేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జానీ షరీఫ్ తదితర నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# అమరావతి పునర్నిర్మాణ సభను విజయవంతం చేయాలి





**అయినవోలు రచ్చబండ సభలో మంత్రి నాదెండ్ల పిలుపు**

**అపోహలొద్దు**

**29 గ్రామాలను అభివృద్ధి చేస్తాం**

**60 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు శంకుస్థాపన**

విజయవాడ మే 1 మనం ప్రతినిధి ప్రపంచంలో ఎక్కడ జరిగని విధంగా 34000 ఎకరాలను 50 రోజుల్లోపు నమ్మకంతో రైతులు రాజధాని నిర్మాణానికి అందించారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు..గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం ఐయినవోలు గ్రామం రామాలయం సెంటర్ వద్ద రచ్చబండ కార్యక్రమం జరిగింది. రచ్చబండలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీ అమరావతిలో జరుగబోయే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రాజకీయ నాయకులు, చైతన్యం కలిగిన ప్రజలు.... ప్రధాని సభను విజయవంతం చేయాలన్నారు..ప్రజలకు మంచి పరిపాలన అందించాలనే సంకల్పంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం పరిపాలన అనుభవం లేని ప్రభుత్వం గా, ప్రజల నమ్మకాన్ని కోల్పోయినదిగా పేర్కొన్నారు. కావాలనే విధ్వంసానికి పాల్పడి, అభివృద్ధికి ఆటంకాలు కలిగించిందని విమర్శించారు. అప్పటి పాలకులు ప్రాజెక్టులను నిలిపివేసి, రోడ్లను తవ్వించి, కేబుల్‌లను ఎత్తుకుపోయారన్నారు.ఇప్పటివరకు దేశంలో ఎక్కడా జరగని విధంగా, భారత ప్రధాని రెండవసారి రాజధాని శంకుస్థాపన కార్యక్రమానికి రావడం గొప్ప ఘట్టంగా అభివర్ణించారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి మరో కీలకమైన మైలురాయిగా పేర్కొన్నారు.అమరావతి రైతులు త్యాగాలు ఫలితమే కూటమి ప్రభుత్వ ఏర్పడడానికి కారణం అన్నారు.. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన 29 గ్రామాలను అభివృద్ధికి భరోసా ఇచ్చారు.. ఒక నగరం అభివృద్ధి జరగాలంటే ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, ఎయిర్పోర్ట్ రావాలన్నారు .... మంచి పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, టిడిపి జనసేన బిజెపి నాయకులు, ఎర్రబాలెం, బేతపూడి, అయినవోలు గ్రామాల ప్రజలు, కూటమి నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పసుపు తోరణాలతో ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ ముస్తాబు

**మోదీ పర్యటన దృష్ట్యా నూతన శోభ**



ఇబ్రహీంపట్నం, మే1, మనం న్యూస్మే 2వ తేదీన అమరావతి రాజధాని లో గల వెలగపూడి లో జరగనున్న అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోదీ వస్తున్న సందర్భంగా ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ పచ్చ తోరణాలతో నూతన శోభను సంతరించుకుంది. కూటమి పార్టీల జెండాలతో ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ మొత్తం ముస్తాబు చేస్తున్నారు. ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చనుమోలు నారాయణరావు, కొండపల్లి చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, ఉప్పతల గోపాలరావు, షేక్ మబూ, విగ్నేశ్వరరావు, స్వతంత్ర కుమార్, మండడపు దుర్గారావు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్ విజయానంద్





అమరావతి మే ఒకటి మనం బ్యూరో గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడి అమరావతి రాజధాని పనులు పున:ప్రారంభానికి విచ్చేయుచున్న సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పరిశీలించారు.ప్రధాన సభా వేదిక,ఫైలాన్,పార్కింగ్ ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించి ఎక్కడా ఎలాంటి లోపాలకు తావులేని రీతిలో పెద్దఎత్తున ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఈకార్యక్రమానికి బస్సుల్లో వస్తున్న ప్రజలకు అల్పాహారం, తాగునీరు,మధ్యాహ్న భోజనం,రాత్రి భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం సిఎస్ విజయానంద్ శరవేగంగా జరుగుతున్నఏర్పాట్లపై అధికారులను అడిగి తెల్సుకున్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా,టిఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే,పియం పర్యటన ఏర్పాట్ల రాష్ట్ర నోడలు అధికారి జి.వీరపాండ్యన్,గుంటూరు జిల్లా కలక్టర్ నాగలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

## సముద్రంలోకి వృధాగా పోతున్న కృష్ణానది జలాలు

**- భవిష్యత్తులో అమరావతి రాజధానికి నీటి కష్టాలు తప్పవు**

**- ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కృష్ణా జలాల వృధానీ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి**

**- రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వరరావు గౌడ్**

గాంధీనగర్ మే 1 మనం న్యూస్:- భవిష్యత్తులో తాగడానికి చుక్క నీరు కూడా ఉండదని దానికోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోని కృష్ణానదిపై చెక్ డ్యాములు నిర్మించాలని కూటమి ప్రభుత్వానికి రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వరరావు గౌడ్ గురువారం ఓ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రకాశం బ్యారేజి నుండి కొన్ని లక్షల క్యూసెక్కులు కృష్ణానది జలాలు వృధాగా సముద్రంలోకి పోతున్నాయని, వాటిని నిలుపుదళ చేసే విధంగా ప్రణాళిక బద్ధంగా ప్రాజెక్టు నిర్మాణం చేయాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వం భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని నీటి నిలవలకు కావలసిన ప్రతిపాదకను సిద్ధం చేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత జనాభా నిష్పత్తి పెరిగింది కానీ నీటి వనరులు సమృద్ధి ఏమాత్రం పెరగలేదని, రాష్ట్రం విడిపోయినా నాటి నుండి నేటి వరకు గత, ఇప్పటి ప్రభుత్వాలు నీటి నిల్వలు పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం అన్నారు. అమరావతి రాజధానిగా ఎన్నో కొత్త కంపెనీలు మరెన్నో నిర్మాణా పనులు జరుగుతున్నాయని, రాజధానిగా విజయవాడ భవిష్యత్తులో పెద్దనగరంగా ఉండబోతుందన్నారు. తాగునీటి అవసరాలు కూడా పెరుగుతాయి ,ఇబ్బందులు పడకుండా ఉండాలి అంటే ఇప్పటి నుండే ప్రతినీటి బొట్టును కాపాడుకోవాలి లేదంటే తాగడానికి గుక్క నీరు కూడా దొరకదు వాటర్ బాటిల్ 100 నుండి 200 వరకు ఖర్చు పెట్టాల్సి వచ్చే పరిస్థితికి వస్తుంది అందుకోసం కృష్ణా నదిపై చెక్ డ్యామ్ లు నిర్మించాలని కోరారు. విజినరీ విజనరీ అంటూ భవిష్యత్తు తరాల గురించి ముందుగా ఆలోచించే నారా చంద్రబాబు తాగునీటి సమస్యలపై రాబోయే తరాలా కోసం ఎందుకు ఆలోచన చేయడం లేదని అన్నారు. ఢిల్లీలో మోడీ గారిని కలిసి చాలాసార్లు మెమరండాలు అందించామని ఈ విషయంపై ఆయన కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. పార్లమెంట్ లో ఈ విషయంపై మన రాష్ట్ర ఎంపీలు గళం విప్పాలని, మౌలిక సదుపాయాలు అయ్యే పూర్తి ఖర్చును కేంద్రం భరించేలా తీర్మానం చేయాలన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి కార్యాలయంలో మోదిని కలిసి వినతి పత్రాలు అందించామని ఈ విషయంపై ఆయన కూడా సానుకూలంగా స్పందించారని శివనాగేశ్వరరావు గౌడ్ తెలిపారు. రాష్ట్రానికి వస్తున్న "మోదితో" మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సంప్రదింపులు చేసి సముద్రం లోకి వెళ్తున్న నీటి వృధానీ నివారించి లక్షలాదిమంది కుటుంబాలకు, వ్యవసాయం, తాగునీరు సమస్యల పై ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనీ కోరారు.

## లారీ డ్రైవర్ బల్లా హరీష్ కుటుంబానికి ఆర్థిక సాయం...!!!

**అండగా నిలిచిన సత్యదేవ ట్రాన్స్ పోర్ట్ యజమాని...!!!**



ఇబ్రహీంపట్నం, మే1, మనం న్యూస్లారీ డ్రైవర్ బల్లా హరీష్ కుటుంబానికి సత్యదేవ ట్రాన్స్పోర్ట్ యజమాని మాగంటి పూర్ణ 60 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మూలపాడు కు చెందిన హరీష్ సత్యదేవ ట్రాన్స్పోర్ట్ లో లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. లారీ డ్రైవర్ బల్లా హరీష్ ఆకస్మిక మృతి చెందడంతో ఆ కుటుంబానికి మానవతా దృక్పథంతో గురువారం 60 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. పుట్టెడు దఃఖంతో ఉన్న ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవడంతో పలువురు ట్రాన్స్పోర్ట్ యజమానికి అభినందనలు తెలిపారు....

## అమరావతి సభకు వచ్చే వారికి ఏర్పాట్లపై దృష్టి

**దెందులూరు నుండి ప్రధాని పర్యటనకు వెళ్లే వారి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యానందరావు.**





కొత్తపేట మే 01 మనం న్యూస్. రేపు అమరావతిలో జరిగే పనుల పునఃప్రారంభం, ప్రధాని పర్యటనకు సంబంధించి దెందులూరు నియోజకవర్గం నుండి వెళ్ళే కార్యకర్తల కోసం చేసిన ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరిశీలించారు. ఈ సందర్భంగా బస్సుల్లో వెళ్లే వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా మంచి నీళ్ల బాటిల్స్, భోజనం పేకెట్స్, ఎండ తీవ్రత ను దృష్టిలో పెట్టుకొని ఓ ఆర్ ఎస్ పేకెట్ లు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు




యు. కొత్తపల్లి మే 1 (మనం న్యూస్) మండలంలో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు సిఐటియు ఆధ్వర్యంలో ఆశ, అంగన్వాడి, భవన నిర్మాణ, యానిమేటర్లు, విద్యుత్ కార్మికులు కార్మిక దినోత్సవ వేడుకలను నిర్వహించారు జిల్లా కేంద్రం సిపిఎం నాయకురాలు జి. బేబీ రాణి కొత్తపల్లి ఊర చెరువు సెంటర్, తాసిల్దార్ కార్యాలయం సమీపము వద్ద సిఐటి జెండాలను ఆవిష్కరించి తాసిల్దార్ కార్యాలయం నుండి ఉప్పాడ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా సిపిఎం నాయకురాలు బేబీ రాణి మాట్లాడుతూ ఐక్యంగా ఉంటేనే కార్మిక సంఘాలు బలోపేతం అవుతాయని దానిద్వారా రాష్ట్ర, కేంద్రంలో కార్మిక హక్కులను సాధించగలమని తెలిపారు ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.నాగేశ్వరరావు,, మండల సిపిఎం నాయకులు గుర్రాల అప్పారెడ్డి , బిల్డింగ్ వర్కర్స్ మండల కార్యదర్శి సిహెచ్ సాంబశివ కుమార్, వి ఎస్ నారాయణ, సిహెచ్ చిన్ని, గంగ బాబు, పి విజయ కుమార్, డి సోమరాజు, ఏ సుబ్రహ్మణ్యం, ఏ వాసు, వి. గంగాధర్, ఎం సుబ్రహ్మణ్యం, ఎం ఆశాజ్యోతి, డి పద్మ, తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన వారు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలి

యు. కొత్తపల్లి మే 1 (మనం న్యూస్) అర్హులైన వారు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కూటమి ప్రభుత్వం కల్పించిందని కొత్తపల్లి తాసిల్దార్ జి,చిన్నారావు గురువారం తెలిపారు గ్రామ సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ వద్దకు వెళ్తే అర్హులైన వారు స్థలం కోసం దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ గ్రామ సచివాలయానికి వెళ్లి ఇంటి స్థల నమోదు చేసుకోవాలని కోరారు

## మే డే సందర్బంగా శిలాఫలకం ఆవిష్కరణ



కాట్రేనికోన మే 1 మనం న్యూస్ :నూతనం గా ఏర్పాటు చేసిన యూనియన్ కార్యవర్గం తో కూడిన శిలాఫలకం ను శ్రీ సూర్య పెయింటర్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. స్వీట్స్ పంచారు. కార్యక్రమం లో వరసాల చిన్నా రావు, రేవు వెంకట రమణ, జగడం చినబాబు, వజ్రపు సూర్య రమేష్, అయితబత్తుల మూర్తి, బొంతు రాంబాబు, చిక్కం విజయ దుర్గా శ్రీనివాస్, రేవు వెంకట రమణ, జగడం మురళి తదితరులు ఉన్నారు

## ఘనంగా మేడే వేడుకలలో కార్మికులు



ఆగిరిపల్లి, మే 1 (మనం న్యూస్) బీ మే డే వేడుకల సందర్భంగా సిఐటియు కార్యదర్శి కె వి కె ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను మోడీ పాలనలోని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందనీ,హక్కులు పునరుద్ధరణ జరగాలంటే పోరాటాలే శరణ్యమని కుశలవ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో జరిగే వేడుకల అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం మే డే ను పురస్కరించుకొని ఆగిరిపల్లి మండలం, నెక్కలం గొల్లగూడెం లోని కుశలవలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ప్రాణ త్యాగాల వల్ల వచ్చిన లేబర్ చట్టాలను మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా విభజించడం చాలా దుర్మార్గమని దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీనియర్ ఉద్యోగి ఉప్పు కోటేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేయగా,సిఐటియు ఉపాధ్యక్షులు రాజులపాటి చంటి, సిపిఎం కార్యదర్శి చాకిరి శివ నాగరాజు,ముత్యాల నరేష్, అయ్యప్ప, సామియేలు తదితర కార్మికులు జండా ఆవిష్కరణ లో పాల్గొన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలో శ్రామిక, కర్షక వర్గాల కష్టజీవుల జీవనంపై అమానుష దాడులకు పాల్పడుతుందని, సిపిఎం కార్యదర్శి చాకిరి శివ నాగరాజు అన్నారు. ప్రతి సంవత్సరం మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం జరుపుకుటూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మికుల శ్రమను వారి విజయాలను, హక్కులను గుర్తు చేసుకుంటూ సమాజంలో కార్మికులు ముఖ్యమైన భాగం అని,ప్రతి రంగంలోనూ ప్రతి స్థాయిలోనూ తమ పనిని నెరవేరుస్తూ ముందుకు కదులుతామని అన్నారు. మండలంలోనీ అడవి నెక్కలం అంబేద్కర్ నగర్ వద్ద, నెక్కలం గొల్లగూడెం సచివాలయం వద్ద,మేడే ను పురస్కరించుకొని జండా ఆవిష్కరణ లు జరిపారు.